క్లుప్తంగా

వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న వేణుగోపాలస్వామి

జామి: మండలంలోని ఏ.ఆర్.పేట పంచాయతీ పుష్పగిరి గ్రామం లోని వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానఅర్చకులు ఫణిహారం సీతారామాచార్యులు స్వామి వారిని వివిధ పుష్పాలు, తులసీదళాలమాలలతో విశేషంగా అలంకరించారు. స్వామివారికి భక్తులతో పూజలు,అభిషేకాలు చేయించారు.

పాఠశాలల సందర్శన


వెల్దాంలో మధ్యాహ్న భోజన వంటకాలను రుచిచూస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: మండలంలోని వీలుపర్తి, వెల్దాం గ్రామ ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ బాల భాస్కర రావు శనివారం సందర్శించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించి, వారితో తెలుగు, ఇంగ్లిష్ పదాలు రాయించారు. వెల్దాం పాఠశాలలో పెరటితోటను పరిశీలించి, ఉపాధ్యాయులను అభినందించారు. మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూశారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ


ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో నాయకులు ప్రసాద్, తదితరులు

మెరకముడిదాం: స్థానిక ఉన్నత పాఠశాలలోని 41మంది 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ఎడ్యుటెక్ బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ సభ్యుడు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, మెరకముడిదాం పీఏసీఎస్ అధ్యక్షుడు కె.గుర్రాజు శనివారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దడంతో పాటు ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెట్టారన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కె.అప్పలరాజు, హెచ్‌ఎం కోట్ల ఎల్లంనాయుడులు, ఎంపీటీసీ బోనెల గోపి, నాయకుడు లెంక భాస్కర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాకులమాత యాత్రపై సమీక్ష


పాస్టర్లతో చర్చిస్తున్న సీఐ చంద్రశేఖర్

కొత్తవలస: మండలంలోని కొండడాబాల వద్ద వ్యాకులమాత యాత్ర ఫిబ్రవరి–4వ తేదీన నిర్వ హించనున్నారు. ఈనేపథ్యంలో సీఐ వి.చంద్రశేఖర్ తన సిబ్బందిలో కలిసి వ్యాకుల మాత క్షే త్రాన్ని శనివారం సందర్శించారు.అక్కడ పాస్టర్లతో యాత్ర ఏర్పాట్లుపై చర్చించారు. యాత్రకు సుమారు లక్షమంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పాస్టర్లు సీఐకు వివరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని, పటిష్ట పోలీస్ బందోబస్తు కల్పి స్తామని సీఐ తెలిపారు. పాస్టర్లు గొంగడ రాజు,వై.వి.రమేష్, జోజయ్య, ఏఎస్ఐ పైడిరాజు పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మ తీర్థం


పూజలందుకుంటున్న పరదేశమ్మ తల్లి

లక్కవరపుకోట: మండలంలోని భీమాళి గ్రామంలో పరదేశమ్మ తల్లి తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగాయి. మొదటి మూడుస్థానాల్లో నిలిచిన జట్లుకు ఆ గ్రామ సర్పంచ్ కొయ్యాన కృష్ణ బహుమతులు అందజేశారు. సాయంత్రం ఉత్సవ కమిటీ పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.

ఆరోగ్య సురక్షతో ఊరిలోనే మెరుగైన వైద్యసేవలు

• ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు


శృంగవరపుకోట: గోపాలపల్లిలో వృద్ధురాలికి హెల్త్‌కార్డు, మందుల కిట్ అందజే స్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వారి ఊరిలోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా మండలంలోని గోపాలపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. హెల్ప్‌డెస్క్, ఓపీ రిజిస్ట్రేషన్, ఐటీరూమ్, ల్యాబ్, ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, మందుల కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్‌ను పరిశీలించారు. రోగులను పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతో పాటు వైద్యులు అందించిన సేవలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్య మన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు వ్యయపరిమితిని రూ.25లక్షలకు పెంచినట్లు చెప్పారు. దీర్ఘకాలిక రోగులకు నేరుగా వారి ఇళ్లకు మందులు పంపిస్తున్నామని, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలువురికి మందుల కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఐ.సుబ్బలక్ష్మి, సర్పంచ్ ఏ.మహేశ్వరరావు, ఎంపీటీసీ జీ.సన్యాసప్పడు, వైద్యాధికారులు, సచివాలయ, ఐసీడీఎస్ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

బొండపల్లి: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ చల్లా చలంనాయుడు తెలిపారు. గొల్లుపాలెం గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష–2'లో భాగంగా శనివారం వైద్య శిబిరం ఏ ర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు దేవుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కె. సత్యవతి, సిబ్బంది సాధారణ వైద్యపరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వ హించారు. అవసరమైన వారికి ఉచి తంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. స్థానిక స ర్పంచ్ పోతల రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పోతల కన్నంనాయుడు, పల్లి రాము నాయుడు,గొల్లు సతీష్, తొత్తడి సత్తిబాబు,పల్లి రఘు,తదితరులు పాల్గొన్నారు.


మహిళకు కళ్లాద్దాలు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు

పేదల ఆరోగ్య భద్రతకు భరోసా

చీపురుపల్లి: పేద ప్రజల ఆరోగ్య భద్రతకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పించారని చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి చెప్పారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు వైఎస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ సుధారాణి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకు నేందుకు వ్యయపరిమితిని సీఎం జగన్ రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచారన్నారు. నాయకులు ఇప్పిలి గోవింద, ముల్లు పైడిరాజు, తమ్మిన శేఖర్‌పాత్రుడు, కోరుకొండ దాలయ్య, కరణం ఆది, సూరు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న సర్పంచ్ సుధారాణి, నాయకులు

క్వారీ నిర్వహణపై అభిప్రాయ సేకరణ


సభలో మాట్లాడుతున్న అధికారులు

మెంటాడ(గజపతినగరం రూరల్): కొణిశ గ్రామంలో సర్వే నంబర్ 178లోని 9 హెక్టార్లలో క్వారీ నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌ఓ) సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం ఆగ్రామంలో ప్రజాభిప్రాయసేకరణ చేపట్టారు. క్వారీ నిర్వహణపై తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు తమ అభిప్రాయాన్ని అధికారులకు చెప్పారు. గ్రామాభివృద్ధికి క్వారీ యాజ మాన్యం తమవంతు సహాయం చేయాలని కోరారు. క్వారీ నుంచి రాయిని గ్రామం మధ్యలో నుంచి ఉన్న రోడ్డు మార్గంలో కాకుండా గ్రామానికి వెలుపల నుంచి నూతనంగా రింగు రోడ్డు వేసుకుని ఆ మార్గంలో తరలించేలా చూడాలని సూచించారు. ప్రజాభిప్రాయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని డీఆర్‌ఓ సుదర్శన్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి అనిత తెలిపారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం


మధ్యాహ్న భోజనాలను పరిశీలిస్తున్న గురుకులాల సమన్వయకర్త పద్మజ, ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్

వేపాడ: గురుకులాల్లో చదువుకుంటున్న పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేయాలని గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ కర్త పద్మజ సూచించారు. స్థానిక బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఆమె సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వసతి సదుపాయం, సమస్యలపై ఆరా తీశారు. రికార్డులను, మధ్యాహ్న భోజనాలను పరిశీ లించారు. పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గరపడుతున్నందున విద్యార్థినులను సన్నద్ధం చేయాలని, చదువులో వెనుకబడిన వారిపై దృష్టిపెట్టాల ని ఉపాధ్యాయినులకు సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్ వైస్ ప్రిన్సిపాల్ ఉషారాణి ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి


మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ లబ్ధిదారులను కోరారు. హౌసింగ్‌డేలో భాగంగా మండలంలోని బొద్దాం సచి వాలయంలో లబ్ధిదారులతో శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని, అవసరమైన వారు వెలుగు ద్వారా రుణం తీసుకోవచ్చని చెప్పారు. హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు, ఉపాధి హామీ పథకం ఏపీఓ ఆదిలక్ష్మి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు కౌన్సెలింగ్


డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీపీటీఓ అప్పలనారాయణ, డీఎం రమేష్

శృంగవరపుకోట: ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ఆర్టీసీ డిపోలో డీపీటీఓ సీహెచ్.అప్పలనారాయణ, డీఎం. కె.రమేష్ బస్సు డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులకు సోమవారంకౌన్సెలింగ్ ఇచ్చారు. రహదారి భద్రతకు తీసుకోవాల్సిన నియమాలు, జాగ్రత్తలను అధికారులు వివరించారు. డ్రైవర్లు విధినిర్వహణకు వెళ్లేటప్పుడు వారిని ఎలా సాగనంపాలి, వారి ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలో వారి కుటుంబ సభ్యులకు సూచించారు.

నేడు వేపాడలో ఆసరా సంబరాలు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు

వేపాడ: మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఆదివారం నిర్వహించనున్నట్లు వెలుగు ఏపీఎం శ్రీనివా సరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేపాడ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సంబరాలకు ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలో 1,020 డ్వాక్రా సంఘాల్లోని 11,663 మంది సభ్యులకు ఆసరా నాలుగో విడత కింద ప్రభుత్వం రూ.6.63 కోట్లు జమ చేసిందని వివరించారు. మొత్తం నాలు గు విడతల్లో రూ.26.52 కోట్లు సభ్యుల ఖాతాల్లో నేరుగా జమయ్యాయని తెలిపారు. ఆసరా సంబరాలకు లబ్ధిదారులతో పాటు మండల ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సంబంధిత ఏర్పాట్లను ఎంపీపీ సత్యవంతు డు, వెలుగు ఏసీ ఆదయ్య తదితరులు పరిశీలించారు.

చీపురుపల్లిలో రేపు..


చీపురుపల్లి: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో ఈనెల 29న మండల స్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పార్టీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ తెలిపారు. స్వయం సహాయ సంఘాల అధ్యక్షులతో మండల కేంద్రంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసరా సంబరాలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరవుతారని చెప్పారు. మండలంలో ఆసరా లబ్ధిదారులు పదివేలకు పైగా ఉన్నారని, వారంతా సంబరాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పతివాడ రాజారావు, కోరుకొండ దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్ల ఎంపీడీఓకు బదిలీ

గుర్ల: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) బి.కల్యాణి శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు ఇక్కడి నుంచి బదిలీ చేశారని శనివారం ఆమె చెప్పారు.

నేడు, రేపు జిల్లాస్థాయి పోటీలు

వేపాడ: మండల కేంద్రంలో గ్రామ దేవతలు ముత్యాలమ్మ, పరదేశమ్మ అమ్మవార్ల తీర్థం ఆదివారం, సోమవారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు శనివారం తెలిపారు. ఆదివారం ముత్యాలమ్మ తీర్థం సందర్భంగా 28న జిల్లాస్థాయి కబడ్డీ, ఎడ్ల పరుగు ప్రదర్శన(టైర్ల బళ్లు), సంగిడీరాళ్ల పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం పరదేశమ్మ తీర్థం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతకు గ్రాము బంగారం, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి 50 గ్రాముల వెండి, తర్వాత అయిదు స్థానాల్లో నిలిచిన వారికి 25 గ్రాముల చొప్పున వెండి, తర్వాత స్థానాల్లో నిలిచిన వారికి ఇత్తడి బిందెలు, చీరలు అందజేస్తామని చెప్పారు. అలాగే ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమ తులు అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

ఎన్నికల సమరానికి 'సిద్ధం'


మెరకముడిదాం: మెరకముడిదాం నుంచి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న నాయకుడు విశ్వేశ్వరరావు

2024 సార్వత్రిక ఎన్నికల సమరానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని సంగివలస వద్ద శనివారం శంఖారావం పూరించారు. సిద్ధం' పేరుతో నిర్వహించిన ఈ బహిరంగసభకు గజపతినగరం , ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున ప్రత్యేక బస్సులు, కారులు, ఆటోల్లో తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేయడానికి సిద్ధం కావాలని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. టీడీపీ, ఎల్లోమీడియా, వారి సోషల్ మీడియా చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్


కొత్తవలస: దేశపాత్రునిపాలెం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి సభకు బయలుదేరుతున్న ఎల్.కోట ఎంపీపీ జి.శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు శివ, తదితరులు


కొత్తవలస: కొత్తవలస నుంచి బయలుదేరిన వైస్ ఎంపీపీ శ్రీను,సర్పంచ్ రామస్వామి తదితరులు


జామి: కుమరాం నుంచి వెళుతున్న కార్యకర్తలు


గజపతినగరం: గజపతినగరం నుంచి బయలుదేరుతున్న నాయకులు


వేపాడ: వావిలపాడు నుంచి బయలుదేరిన నాయకులు


బొండపల్లి: గరుడుబిల్లి వద్ద జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చిన్నంనాయుడు


గుర్ల: గుర్ల నుంచి సభకు వెళుతున్న నాయకులు


లక్కవరపుకోట: సభకు పయనమైన లచ్చింపేట, పోతంపేట గ్రామాల నాయకులు


దత్తిరాజేరు: దత్తిరాజేరు నుంచి బస్సులో పయనమమైన నాయకులు


లక్కవరపుకోట: రెల్లిగౌరమ్మపేట నుంచి సభకు బస్సులో వెళుతున్న కార్యకర్తలు

విజేతలకు అభినందన


కొత్తవలస: ఎస్.కోట నియోజకవర్గస్థాయి మహిళల వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచి గనిసెట్టిపాలెం జట్టు

కొత్తవలస: ఎస్.కోటలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'ఆడుదాం– ఆంధ్రా' మహిళా విభాగం వాలీబాల్ పోటీల్లో కొత్తవలస మండలంలోని గనిశెట్టిపాలెం సచివాల యం జట్టు విజేతగా నిలిచిందని పీడీ కె.కృష్ణంరాజు శనివారం తెలిపారు.ఈ జట్టుకు రూ.35 వేల నగదు బహుమతిని ప్రభుత్వం అందజేయనుందని ఆయన చెప్పారు. ఈనెల 31 తేదీ నుంచి వచ్చేనెల 5 వరకు విజయనగరంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. విజేత జట్టును పీడీతో పాటు సంబంధిత సచివాలయ సిబ్బంది, అభినందించారు.

టి.భూర్జవలస జట్టుకు తృతీయస్థానం

దత్తిరాజేరు: 'ఆడుదాం–ఆంధ్రా' నియోజకవర్గస్థాయిలో క్రికెట్ పోటీల్లో టి.భూర్జవలస జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. సర్పంచ్ క్రాంతికుమార్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను క్రీడాకారులను శనివారం అభినందించారు.


దత్తిరాజేరు: గజపతినగరం నియోజకవర్గస్థాయి పురుషుల క్రికెట్‌లో తృతీయస్థానంలో నిలిచిన టి.భూర్జవలస జట్టు

అభివృద్ధి పనులపై దృష్టి


సమీక్ష నిర్వహిస్తున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి పి.ఎస్.వి.లక్ష్మీ నారాయణ మండల అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం ఆయన కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు పనులను, పలు గ్రామాల్లో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని చేయాలని సూచించారు. జగనన్న ఆరోగ్యసురక్షపై ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించే ముందు దండోరా వేయించాలని ఆదేశించారు. సచివాలయా ల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రకియపై ఆరా తీశారు. వ్యవసాయ, ఉపాధి, వెలుగు, విద్య, వైద్య, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణకు ఎంపికల ప్రక్రియ వాయిదా

చీపురుపల్లి: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగం వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో ఈనెల 29న నిర్వహించాల్సిన ఎంపికల ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడిందని వెలుగు ఏపీఎం ఎం.వి.రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికల ప్రక్రియ తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.